బాధ్యతలు స్వీకరించిన పేట్ బషీరాబాద్ ఏసీపీ



బాధ్యతలు స్వీకరించిన బాల గంగిరెడ్డి

కుత్బుల్లాపూర్: పేట్ బషీరాబాద్ ఏసీపీగా బాల గంగిరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన రాములు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ సంఘాలు, యువత సహకరించాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని వినతి



నిజాంపేట్ : పార్టీ కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి బదిలీ

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)విజయేందర్‌రెడ్డి బదిలీ అయ్యారు. దాదాపు రెండేళ్లుగా ఇక్కడ అడిషనల్ కలెక్టర్గా పనిచేస్తున్న ఆయనను నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్గా బదిలీ చేస్తూ.. గురువారం ప్రభుత్వ రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఇప్పటి వరకు ఎవ్వరినీ నియమించలేదు. మేడ్చల్ జిల్లాలో రెవెన్యూశాఖలో ప్రభుత్వం చేపట్టిన భూ భారతి కార్యక్రమంలో ఆయన కీలకంగా పనిచేశారు.



కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కె.ఎం.ప్రతాప్



జయరామ్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఆంజనేయం.. మహావీరం

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులు

హనుమాన్ జయంతి వేడుకలు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉదయమే ఆయా ప్రాంతాల్లోని హనుమాన్ ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు. ఈ సందర్భంగా స్వామి వారికి సింధూర పూజ, తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాల ప్రాంగణంలో ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. – కుత్బుల్లాపూర్



నిజాంపేట్ బస్టాప్‌లోని ఆలయంలో జరిగిన వేడుకల్లో మాజీ మేయర్ కొలన్ నీలారెడ్డి



కైసర్‌నగర్‌లోని హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

ఆలయ కమిటీ ముసుగులో కబ్జా!

పరిశీలించి చర్యలు తీసుకుంటామన్న తహసీల్దార్



నిజాంపేట్: సర్కారు భూములే కదా ఎవరూ పట్టించుకోరులే అనుకున్నారో ఏమో.. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆలయ కమిటీ ముసుగులో దర్జాగా కబ్జా చేసి దేవుడికే శఠగోపం పెట్టారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 332లో విలువైన ప్రభుత్వ స్థలం శ్రీ మల్లికార్జున, భ్రమరాంబిక దేవి, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి ఆలయం కోసం గతంలో తమకు తామే రెవెన్యూ యంత్రాంగంకు ఏ మాత్రం సంబంధం లేకుండా కేటాయించుకున్నారు. బాచుపల్లి మండలంలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 332లో సుమారు 2 ఎకరాల వరకు ఉంది. ఈ స్థలం విలువ ప్రస్తుతం వందల కోట్లు పలుకుతుంది. ఇంత ఖరీదైన స్థలం కేవలం దేవుడికే అంటే ఎలా.. అందుకే అన్ని పార్టీల నాయకులు ఏకమై తలాపాపం తిలా పిడికెడు అనేలా పంచుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భారీ షెటర్లు నిర్మించి ప్రతి నెల వేల రూపాయలకు అద్దెలకు ఇస్తూ ప్రభుత్వ ఆస్తులను, దేవుడి మాన్యాలను దోచుకుంటున్నారు. ఈ విషయంపై ఎమ్మార్వో వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మావోయిస్టుల ఎన్‌కౌంటర్ అనాగరికం



నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

జగద్గిరిగుట్ట: శాంతి చర్చలకు సిద్ధమని నాలుగు సార్లు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేయడం హేయమైన చర్య అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని కోరుతూ జగద్గిరిగుట్ట బస్టాప్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ పౌర సమాజం మొత్తం శాంతి చర్చలు జరపాలని కోరుతున్నా కేంద్రంలోని బీజేపీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులను మన దేశంలోకి పంపించి భారతీయులను చంపిన వారితో శాంతి చర్చలు చేసి, దేశపౌరులతో చర్చలు జరపకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్, వెంకట్, దుర్గయ్య, సహదేవరెడ్డి, బాబు, సామెల్, రవి, ముసలయ్య, బాబు, ఆశయ్య, సైదులు, కృష్ణ, జంబూ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో మెరుగైన ఫలితాలు సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి



శిక్షణలో మాట్లాడుతున్న డీఈఓ విజయకుమారి

రంగారెడ్డినగర్: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి మెరుగైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని డీఈఓ విజయకుమారి అన్నారు. కుత్బుల్లాపూర్ మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జీడిమెట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి నైపుణ్యంపై శిక్షణా తరగతులను గురువారం ఎంఈఓ జెమిని కుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. అనంతరం కోర్స్ డైరెక్టర్, ఎంఈవో జెమినికుమారి మాట్లాడుతూ.. తెలుగు, ఆంగ్ల మధ్యమాల్లో పరిసరాల పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాపై ఇస్తున్న శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన శిక్షణ తరగతుల్లో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలి

కుత్బుల్లాపూర్: ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధి సాగర్ టైలర్స్ క్రాస్ రోడ్డు నుంచి వేంకటేశ్వర కాలనీ ఎంఎస్ రెడ్డి నగర్ వరకు జరుగుతున్న సీసీ రోడ్డు పనులను గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, జనరల్ సెక్రటరీ సతీష్ చక్రవర్తి, వెంకట్ రెడ్డి, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, చిత్తారి, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, మహేష్, శ్రవణ్, ఈశ్వర్, శివ, వరుణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ నాగరాజు

కుత్బుల్లాపూర్: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. గురువారం దేవరయాంజాల్‌లోని స్విగ్గీ వేర్‌హౌస్ వద్ద ఆ సంస్థ ఉద్యోగులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, రాంగ్ రూట్, త్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చలాన్‌లతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అల్వాల్ ట్రాఫిక్ సిబ్బంది, స్విగ్గీ వేర్‌హౌస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముమ్మరంగా డీసిల్టింగ్ పనులు



రోడామేస్త్రి నగర్ నాలా వద్ద..



సూరారం, శ్రీ కృష్ణ నగర్‌లో...

జగద్గిరిగుట్ట: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జీహెచ్ఎంసీ అధికారులు డీసిల్టింగ్ పనులు వేగవంతం చేశారు. కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని జంట సర్కిల్‌లు (గాజులరామారం, కుత్బుల్లాపూర్)లలో సుమారు రూ.1.60 కోట్ల నిధులతో జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. జూన్ లోగా ఈ పనులను పూర్తి చేయాల్సి ఉంది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో 21 కిలో మీటర్లు డీసిల్టింగ్ టార్గెట్ ఉండగా.. ఇప్పటి వరకు 12 కి.మీ (55 శాతం), గాజులరామారం పరిధిలో 14 కిలోమీటర్లు డీసిల్టింగ్ టార్గెట్ ఉండగా.. ఇప్పటి వరకు 10 కి.మీ (70 శాతం) పనులు పూర్తి చేశారు. వీటికి సంబంధించిన కార్టింగ్ పనులు కూడా అధికారులు వేగవంతం చేసారు.

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయండి

జీడిమెట్ల: విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్‌లు మారాయి. పాత నెంబర్‌లో స్థానంలో వారికి కొత్త నెంబర్‌లను కేటాయించారు. మీ ప్రాంతాల్లో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పటినా, విద్యుత్ సరఫరాలో హై ఓల్టేజీ, లో ఓల్టేజీ సమస్యలు తలెత్తిన విద్యుత్‌శాఖా అధికారులను కింది ఫోన్ నెంబర్‌లలో సంప్రదించవచ్చు.

జీడిమెట్ల డీఈ	8712472723
జీడిమెట్ల ఏడీఈ	8712472724
ఐడీఏ జీడిమెట్ల ఏఈ	8712472729
అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ జీడిమెట్ల	8712472734
జూనియల్ అకౌంట్స్ ఆఫీసర్	8712472735
జీడిమెట్ల కంట్రోల్ రూం	8712472737
జీడిమెట్ల ఎఫ్ఓసీ	8712472712
ఏఈ షాపూర్‌నగర్	8712472732
షాపూర్‌నగర్ ఏడీఈ	8712472725
బౌరంపేట్ ఏఈ	8712472726
డీపి పల్లి ఏఈ	8712472728
నిజాంపేట్ ఏఈ	8712472730
ప్రగతినగర్ ఏఈ	8712472731
ఏఈ జీడిమెట్ల	8712472733
ప్రగతినగర్ సబ్‌స్టేషన్	8712472737

నిజాంపేట్ : అత్యవసర సమయంలో విద్యుత్ శాఖ అధికారుల సమాచారం కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు మారినట్లు అధికారులు తెలిపారు. ఎఫ్ఓసీ బాచుపల్లి 8712472714, కంట్రోల్ రూమ్ కూకట్‌పల్లి 8712472721, కంట్రోల్ రూమ్ మేడ్చల్ 8712472559, మియాపూర్ 8712472695, ఏఈ బాచుపల్లి 8712472697. ఇకపై పలు విద్యుత్ సమస్యలపై ఈ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

చింతల్: టీజీఎస్పీడీసీఎల్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వినియోగంలో ఉన్న విద్యుత్ అధికారులు, ఫ్యూజ్ ఆఫ్ కాల్ మొబైల్ ఫోన్ నెంబర్లు మారాయని బోయిన్‌పల్లి డివిజనల్ ఇంజినీర్ గోపాల్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. టీజీ ఎస్పీడీసీఎల్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోకి వచ్చే ఫోన్ నెంబర్లు ఇవే..

డివిజనల్ ఇంజినీర్ డీఈ (ఆపరేషన్స్) బోయిన్‌పల్లి

8712470325	ఏడిఈఎఫ్‌బోయిన్‌పల్లి
8712470346	ఏడీఈ ఆపరేషన్ బాలానగర్
8712470347	ఏడీఈ ఆపరేషన్ బోయిన్‌పల్లి
8712470348	ఏడీఈ ఆపరేషన్ రంగారెడ్డినగర్
8712470349	ఏఏఓ/ఈఆర్ఓ/బోయిన్‌పల్లి
8712470332	మెయిన్ సీబీడీ బోయిన్‌పల్లి
8712470380	ఏఈ ఆపరేషన్ ఐడీపీఎల్
8712470382	ఏఈ ఆపరేషన్ బాలానగర్
8712470383	ఏఈ ఆపరేషన్ రంగారెడ్డినగర్
8712470384	ఏఈ ఆపరేషన్ న్యూ బోయిన్‌పల్లి
8712470385	ఏఈ ఆపరేషన్ ఓల్డ్ బోయిన్‌పల్లి
8712470386	ఏఈ ఆపరేషన్ ఫిరోజ్‌గూడ
8712470387	బాలానగర్ ఎఫ్ఓసీ ఆపరేటర్
8712470552	ఐడీపీఎల్ ఎఫ్‌వోసీ ఆపరేటర్
8712470554	రంగారెడ్డినగర్ ఎఫ్ఓసీ ఆపరేటర్
8712470557	ఓల్డ్ బోయిన్పల్లి

న్యూ బోయిన్‌పల్లి ఎఫ్ఓసీ ఆపరేటర్ 8712470559, ఫిరోజ్‌గూడ ఎఫ్ఓసీ ఆపరేటర్ 8712470561 నెంబర్లలో సంప్రదించాలని డీఈ గోపాలరావు తెలిపారు.

24న తిరంగా ర్యాలీ



మాట్లాడుతున్న కార్పొరేటర్ శేషగిరి

సుభాష్‌నగర్: ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతంగా నిర్వహించిందని 24న తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. జిల్లా పార్టీ ఆదేశాల మేరకు డివిజన్ బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయంత్రం 5 గంటలకు తిరంగా ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. డివిజన్ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు ర్యాలీని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకుడు మురళీకృష్ణ, డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గోవర్ధన్, నరేష్‌గౌడ్, శ్రీనివాస్ పటేల్, భవానీ పాల్గొన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్త కె.శైలజ తదితరులు

దుండిగల్: పంటలు వేసే ముందు రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ కె.శైలజ అన్నారు. 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో భాగంగా గురువారం గాగిల్లాపూర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్టి నమూనా పరీక్షల ఆవశ్యకత, వరిలో ప్రధాన ఎరువుల వినియోగం, డ్రమ్ సీడర్ పద్ధతి, సేంద్రీయ ఎరువుల వాడకం, జీవన ఎరువుల ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, మండల వ్యవసాయ అధికారి ఎస్.యాదగిరి, వైఎస్ రెడ్డి, రైతులు శ్రీనివాస్ రావు, దుర్గేష్, నాగరాజు, నరేష్, మధు, పీహెచ్‌డీ విద్యార్థిని కావ్య, సాహితి తదితరులు పాల్గొన్నారు.

వర్షం.. రోడ్లు జలమయం



దేవేందర్ నగర్ ప్రధాన రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



గుంతలమయంగా దూలపల్లిలోని జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే రోడ్డు

సుభాష్‌నగర్: బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కుత్బుల్లాపూర్‌లోని ప్రధాన రోడ్లు జలమయమయ్యాయి. గాజులరామారం నుంచి కైసర్ నగర్ వెళ్లే దేవేందర్‌నగర్ ప్రధాన రోడ్డులో వర్షపు నీరు నిలిచింది. దూలపల్లి నుంచి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే ప్రధాన రోడ్డు దెబ్బతిని గుంతల మయంగా మారింది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక వర్షాకాలం రాకముందే సమస్య ఉన్న రోడ్లను సంబంధిత అధికారులు బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

మురుగు పరుగు.. ఆరోగ్యం బేజారు!

నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదిత్య గార్డెన్‌లో ప్రధాన రోడ్డుపై డ్రైనేజీ నీరు రోడ్డుపై పరుగులు తీస్తుంది. వారం రోజులుగా డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రోడ్డు కావడంతో వాహనాల రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నడిచి వెళ్లేందుకు కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు త్వరితగతిన స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



ఆటో వెనుక ఆటో.. దుర్వాసనతో అవస్థ



సర్కిల్ కార్యాలయం ఎదురుగా నిలిపిన చెత్త ఆటోలు

జగద్గిరిగుట్ట: ఇంటింటికీ చెత్తను సేకరించే ఆటోలు తమ ఆటోలను నేరుగా పైప్‌లైన్ రోడ్డులోని ఎస్‌సీటీపీ ప్లాంట్‌కు చేరుకోవాలి. కొన్ని రోజులుగా ఈ ఆటోలు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలో ఒకే చోట ఆటోలను ఆపుతున్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఎస్‌సీటీపీ ప్లాంట్‌కి 400 పైగా ఆటోలు చెత్తను సేకరించి రావడం, ఒకేసారి ఆటోలు ప్లాంట్ వద్ద జాం కావడంతో ఇబ్బందులు జరుగుతున్నాయి. దీంతో దీంతో మధ్యాహ్నం వరకు మున్సిపల్ కార్యాలయ సమీపంలో నిలుపుతున్నామని పలువురు డ్రైవర్ లు తెలిపారు. కారణం ఏదైనా నిత్యం వేలాది వాహనాలు వెళ్లే కుత్బుల్లాపూర్ రోడ్డులో ఆపడం సరి కాదని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.